# ఆహారం, వ్యవసాయ జన్యు మార్పిడిపై నల్సార్ డిక్లరేషన్

## ఆహారం, వ్యవసాయంలో జన్యు మార్పిడికి సంబంధించిన చట్టపరమైన కోణాలపై రౌండ్ టేబుల్ అనంతరం వెలువడిన ప్రకటన.

సహ నిర్వహణ : నేషనల్ అకాడమీ ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చి, (నల్సార్) యూనివర్సిటీ ఆఫ్ లా, సౌత్ ఎగనెస్ట్ జెనెటిక్ ఇంజనీరింగ్ (ఎస్.ఎ.జి.ఇ) మరియు గ్రెయిన్.

**17-18 జులై, 2010, హైదారబాద్, ఇండియా**

రైతులు, న్యాయవాదులు, న్యాయ అధ్యాపకులు, న్యాయ విద్యార్థులు, మాజీ ప్రభుత్వ అధికారులు, మహిళా సంఘాలు, పౌర సమాజ ప్రతినిధులు, పరిశోధకులు, ఉద్యమ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులపైన మేమంతా హైదరాబాద్ (ఇండియా)లోని నల్సార్ ప్రాంగణంలో జులై 17, 18 తేదీలలో జరిగిన రెండు రోజుల చట్టపరమైన వ్యూహాత్మక వర్క్ షాప్‌లో సమావేశమయ్యాం. మన ఆహార వ్యవస్థలు, విత్తన సార్వభౌమత్వం, వ్యవసాయ పద్ధతులలో జన్యు మార్పిడి (జెనెటిక్ ఇంజనీరింగ్.... జి.ఇ.) కి సంబంధించిన చట్టపరమైన, విధానపరమైన అంశాలపై సమిష్టి అవగాహనను పెంపొందించుకోవడం మా ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం.

రెండు రోజుల ఈ వర్క్ షాప్‌లో భారత రాజ్యాంగంలోని అంశాలు, వ్యవసాయంలో జన్యు మార్పిడికి సంబంధించిన ప్రస్తుత కేంద్ర చట్టాలు, నూతన నియంత్రణ వ్యవస్థ, జన్యు మార్పిడిపై ప్రతిపాదిత ముసాయిదా బిల్లులు, విత్తనాలు, మేథో సంపత్తి హక్కులు, ఆహార భద్రత మొదలైన అంశాలను చర్చించాం. మన చిన్న రైతులు, స్థానిక ప్రజా సమూహాలు ఎదుర్కొంటున్న వాస్తవ న్యాయపరమైన సమస్యలపై కూడా తీవ్రంగా దృష్టి సారించాం. ఈ అంశాలలో తగిన నియంత్రిత వ్యవస్థ, సరళమైన చట్టం లేకపోవడం వల్ల ఉత్పన్నమవుతున్న ఈ సమస్యలపై విస్తృతంగా చర్చించాం.

మొదటగా, మూల వాస్తవాలను మన ప్రధాన ఆహార వనరులను, మనందరినీ పోషించే ఈ భూమిని, మనకు ఆహారం అందిస్తున్న - చిన్న రైతులను పశు పోషకులకు, మత్స్యకారులను దృష్టిలో పెట్టుకుని వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, పశుగణాభివృద్ధి రంగాలలో జన్యు మార్పిడిని నిర్ద్వంద్వంగా తిరస్కరించాం. జన్యు మార్పిడి వ్యవసాయాన్ని ప్రవేశపెట్టడం వల్ల మన న్యాయ, నియంత్రిత వ్యవస్థకు కూడా ముప్పు కలుగుతుంది. ఈ ధోరణి స్థానిక సమూహాల సాంప్రదాయ విధానాలకే గాకుండా, ప్రాథమిక హక్కులు, ఫెడరల్ పద్ధతిలో అంశాల పంపిణీ, గ్రామ పంచాయతీల అధికారాలకు కూడా భంగం కలగ చేస్తుంది.

మన ఆహారం, వ్యవసాయ రంగాలపై ఆధిపత్యం సాగించాలనే స్పష్టమైన అజెండాతో జన్యు మార్పిడి వ్యవసాయాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దేందుకు విత్తన - పురుగు మందుల కంపెనీలు, ప్రైవేట్ రంగ బయోటెక్ సంస్థలు, విదేశీ మరియు స్వదేశీ ప్రభుత్వాలు, అంతర్జాతీయ వాణిజ్య సంస్థలు, సహాయం చేస్తున్నాయని చెప్పుకునే సంస్థలు, ప్రైవేట్ ఆర్థిక సంస్థలు వాటి అనుబంధ ఏజెన్సీలు ఒక పద్ధతి ప్రకారం సాగిస్తున్న కుట్రగా మేము గుర్తించాం.

ఇందువల్ల మేము డిమాండ్ చేస్తున్నాం....

1. దేశంలో జన్యు మార్పిడితో సహా ఆధునిక బయోటెక్నాలజీ ప్రవేశానికి ప్రత్యేకంగా రూపొందించిన 2009, బయోటెక్నాలజీ రెగ్యులేటరీ అథారిటీ బిల్లు (బ్రాయ్)ను ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తక్షణం ఉపసంహరించుకోవాలని. జన్యు మార్పిడిని నియంత్రించేందుకు గాక దానిని మరింత విస్తరించేందుకు ఈ బిల్లును రూపొందించారు. దీనిని ఉపసంహకిరంచుకోవడంతో పాటు జి.ఇ. దుష్ఫలితాలపై ఎవరూ నోరెత్తకుండా వారి వాక్ స్వాతంత్ర్యాన్ని హరించి వేసే క్రూరమైన, రాజ్యాంగ విరుద్ధమైన నిబంధనలను చేరుస్తూ ఈ బిల్లుకు రూపకల్పన చేసి వారు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి.

2. జి.ఇ.కి సంబంధించి ప్రతిపాదిత ఏ చట్టమైనా భారత ఆహార ఉత్పత్తిదారులకు వినియోగదారులకు జన్యు మార్పిడి నుంచి పూర్తి రక్షణ కల్పించాలి తప్ప దాని క్రమబద్ధీకరణకో లేదా పాక్షిక నియంత్రణకో పరిమితం కారాదు. జీవ భద్రతే పరమార్థంగా జీవ వైవిధ్య పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. ఒక్క మాటలో చెప్పాలంటే భారత ఆహార వ్యవసాయ రంగాలకు జి.ఇ.ని పూర్తిగా దూరంగా వుంచాలి.

3. అలాగే, విత్తనాలకు జన్యు మార్పిడికి సంబంధించిన ఏ చట్టంలోనైనా సహజ రైతులకు, పర్యావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులు అవలంబించే రైతులకు ఎటువంటి హాని జరగదనే ఖచ్చితమైన బాధ్యత జవాబుదారీతనం కల్పించే నిబంధనలను తప్పనిసరిగా పొందుపరచాలి. జి.ఇ. అయినా, ఏదయినా అన్ని విత్తన కంపెనీలకు, ప్రభుత్వ, ప్రైవేట్ క్రిమి సంహారక మందుల ఉత్పత్తిదారులకు, ఎరువుల తయారీదారులకు, ఈ నిబంధనలను విధిగా వర్తింప చేయాలి. ఈ బాధ్యత లేదా జవాబుదారీ తనం నిర్వచనం జీవనోపాధులకు, సంస్కృతికి, పర్యావరణానికి హాని జరిగితే పూర్తి పరిహారం చెల్లించేదిగా ఉండాలి తప్ప, ఊహలకు, వేరే విధమైన అన్వయింపులకు, వక్రీకరణకు వీలు కల్పించ రాదు.

4. అంతవరకు తదుపరి క్షేత్ర పరీక్షలకు జి.ఇ.ఎ.సి. అనుమతి ఇవ్వరాదు. జి.ఇ.ఎ.సి. తన 100వ సమావేశంలో మోస్ శాంటో, డ్యుపాంట్, బేయర్ వంటి భారీ విత్తన కంపెనీలకు పుచ్చ, బొప్పాయి, వరి వంటి కొన్ని రకాల ఆహార పంటలకు క్షేత్ర పరీక్షలకు అనుమతి ఇచ్చింది. ఏ ప్రదేశంలో ఈ పరీక్షలకు అనుమతించారో ఆ సమాచారాన్ని ప్రజలకు తక్షణం అందుబాటులోకి తేవడంతో పాటు షరతులకు లోబడి ఈ పరీక్షలకు అనుమతించారో కూడా ప్రజలకు వివరించాలి. ఆ తరువాత ఇటువంటి అనుమతులకు ప్రజా స్పందన వెలువడే వరకు వాటన్నింటిని ఉపసంహరించుకోవాలి.

5. ప్రభుత్వ నిధులతో నడుస్తున్న మన యూనివర్సిటీలలోను, పరిశోధనా సంస్థలలోనూ ప్రైవేట్ రంగ ప్రయోగశాలలలోను జి.ఇ. సంబంధిత పరిశోధనలపై పూర్తి మారటోరియం విధించాలి. ప్రజలకు జవాబుదారీతనం కల్పించే బహిరంగ, సుమోటో డిక్లరేషన్ తోనే ఏ సంస్థనైనా ఈ ప్రయోగాలకు అనుమతించాలి.

6. వివిధ సేకరణ కేంద్రాల నుంచి రైతులకు స్వదేశీ, హైబ్రిడ్ ప్రత్తి రకాలను అందించడానికి భారత ప్రభుత్వం తక్షణం ఉత్తర్వులు జారీ చేయాలి. మార్కెట్‌లలోనూ, వ్యవసాయ విస్తరణ సేవల ద్వారాను, నాన్ బి.టి. ప్రత్తి లభ్యత లేని దయనీయ పరిస్థితికి ఇది సరైన స్పందన కాగలదు.

7. పర్యావరణం, జీవ వైవిధ్య వినియోగం, మానవ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూసే అవకాశం ఉన్న అనర్థాల నియంత్రణకు అనుమతించే జీవ వైవిధ్య చట్టంలోని సెక్షన్ 36(4) (11)ను పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ తక్షణం పరిగణనలోకి తీసుకోవాలి.

8. రైతుల నుంచి శాస్త్రవేత్తల నుంచి, పౌర ప్రజా సంఘాల నుంచి తీవ్రస్థాయి నిసనల అనంతరం బి.టి. వంకాయపై సాధించిన మారటోరియంను ఎత్తివేసే లేదా తొలగించే దిశగా ఎటువంటి చర్యలూ చేపట్టబోమనే నమ్మకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిగించాలి.

9. వ్యవసాయం, పశుగణాభివృద్ధి రంగాలలో జన్యు మార్పిడిని ప్రోత్సహించే విధానపరమైన నిర్ణయాలలో ప్రభుత్వ అధికారుల పాత్రను, జి.ఇ. అనుకూల ప్రైవేట్ విత్తన సంస్థలు, లేదా అంతర్జాతీయ పరిశోధనా కేంద్రాల సహకారంతో స్వల్పకాలిక, దీర్ఘకాలిక శిక్షణా కార్యక్రమాలు చేపట్టకుండా వ్యవసాయ శాస్త్రవేత్తలను తక్షణం నిరోధించాలి. లేకుంటే ఈ విధమైన దొడ్డి దారి వ్యవహారం ప్రభుత్వ రంగ దృక్పథాన్ని ప్రైవేట్ లక్ష్యాల సాధన దిశగా దారి మళ్లించే దుష్ఫలితాలు కలుగుతాయి.

10. వ్యవసాయ భూమిని పెద్ద ఎత్తున ఆహారేతర ఉత్పత్తి, పారిశ్రామిక అవసరాల కోసం మళ్ళించడం వల్ల జీవన విధానాలు, జీవనోపాధులు తలక్రిందులవుతాయి. చాలా వరకు ఇవి మన వ్యవసాయ జీవ వైవిధ్య పరిధిలో ప్రధాన భాగాలుగా వున్నాయి. వీటిని పరిరక్షించుకోవలసిన, పదిల పరచుకోవలసిన అవసరం ఉంది. కాబట్టి వ్యవసాయ భూముల దురాక్రమణను, వాటి వినియోగ మార్పిడిని అరికట్టే సానుకూల చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

11. పేటెంట్ చట్టాలలో మార్పులను, మొక్కల పెంపకం హక్కుల చట్టాన్ని ప్రవేశపెట్టక ముందు భారతదేశంలో జీవప్రాణులపై మేథోసంపత్తి హక్కులకు అనుమతిలేదు. జన్యు మార్పిడి ప్రక్రియలో బయోటెక్ పరిశ్రమ చట్టం ద్వారా జి.ఇ. వృక్ష రకాల వంటి ఉత్పత్తులను బలవంతంగా రుద్ది మేథో సంపత్తి హక్కులను సాధిస్తోంది.

వృక్ష రకాల రక్షణ. రైతుల హక్కుల చట్టం, 2001 (పి.పి.వి.ఎఫ్.ఆర్.ఎ.) క్రింద మోన్‌శాంటో వంటి కంపెనీలకు పి.వి.పి. సర్టిఫికెట్‌ల మంజూరును నిలిపి వేయాల్సిన అవసరం ఉంది. పి.పి.వి. ఎఫ్.ఆర్.ఎ.లోని రైతుల హక్కుల ప్రకటనతో ప్రమేయం లేకుండా, ప్లాంటింగ్ సామాగ్రి ప్రైవేటీకరణకు చట్టం వీలు కల్పిస్తోంది. అమెరికా తరహా ప్రొటెక్షన్ అండ్ యుటిలైజేషన్ ఆఫ్ పబ్లిక్ ఫండెడ్ ఇంటలెచ్యువల్ ప్రోపర్టీ బిల్లు (పి.టు.పి.ఎఫ్.ఇ.పి.) 2008 మన ప్రభుత్వ రంగ మొక్కల పెంపక దార్లను ప్రైవేట్ ప్రయోజనాల కోసం ప్రభుత్వ పరిశోధనలు జరిపే విధంగా ఐ.పి.ఆర్/పి.వి.పి.ల దుర్వినియోగాన్ని ప్రోత్సహిస్తోందన్నది సత్య దూరం కాదు. పేటెంట్ లా అంశాలపై సవరించిన 2009 మషేల్కర్ కమిటీ నివేదిక బయోటెక్ పరిశ్రమకు ఉపయోగపడే మైక్రో ఆర్గానిజమ్ పేటెంట్‌ను సిఫార్సు చేసింది. విత్తన అంశాలపై ఐ.పి.ఆర్. పట్ల గల తప్పుడు సమాచారం కూడా రైతులపై అక్రమ కేసుల బకాయింపునకు దారి తీస్తోంది. దీనిని తక్షణం నిలిపి వేయవలసిన అవసరం ఉంది. ఐ.పి.ఆర్. అంశాలపై నిజమైన బహిరంగ చర్చ తక్షణం జరగాల్సి ఉంది.

రెండు రోజుల విస్తృత చర్యలు ముగిసిన అనంతరం, వ్యవసాయం – పశుగణాభివృద్ధి రంగంలో జన్యు మార్పిడికి మద్ధతు ఇచ్చే వారు మన సాంప్రదాయ వ్యవసాయ విధానాలను స్థానిక విత్తన రకాలను పూర్తిగా విస్మరించారని మేమంతా సమిష్టిగా స్పష్టం చేస్తున్నాం. పోషక విలువల పరంగా, ఆహార సంక్షోభం పరిష్కారం దిశగా సానుకూల మార్గం చూపే వీటిని స్వార్థ ప్రయోజనాల కోసం విస్మరించడం దురదృష్టకరంగా భావిస్తున్నాం. స్థానిక ఉత్పత్తి, వినియోగం, పంపిణీ సూత్రాలతో ముడిపడిన భారతీయ సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులకు మద్ధతు ఇవ్వడం ద్వారా మాత్రమే పోషకాహార లోపం, ఆకలి, వాతావరణ సంక్షోభంతో నిమిత్తం లేకుండా వ్యవసాయోత్పత్తి వంటి సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించుకోగలమని మేము విశ్వసిస్తున్నాం.

మన స్వంత తెలివి తేటలతో స్వీయ పరిజ్ఞానంతో ఈ పద్ధతులు, పరిష్కారాలు అందుబాటులో ఉన్నప్పుడు జి.ఇ. వంటి పరిష్కారేతర అడ్డదారి మార్గాలపై ఆధారపడవలసిన అవసరం ఎంతమాత్రం లేదు. ఈ ప్రక్రియలో చట్టబద్ధమైన, నియంత్రిత వ్యవస్థను పునఃపటిష్టం చేసుకోవాలి. ఇందుకు అనుగుణంగా నిబంధనలను తిరగరాసుకోవాలి. జి.ఇ. విత్తనాలు తత్సంబంధిత విధానాలు రైతుల హక్కులను హరించి వేయడమే గాకుండా, వినియోగదారులను తప్పుద్రోవ పట్టిస్తాయి. ప్రభుత్వ నిర్ణయాలను ఉద్దేశ పూర్వకంగా తమకు అనుకూలంగా ప్రభావితం చేస్తాయి. మన ఆహారం, వ్యవసాయం, జీవన విధానాలలో జన్యు మార్పిడిని స్పష్టంగా, నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తున్నాం. జి.ఇ.కి ఊతమిచ్చే ఉద్దేశంతో మన చట్టాలు, విధానాలకు తలపెట్టిన కృత్రిమ మార్పులను సవరణలను ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాం...

1. అచ్యుతానంద సాహు, అడ్వకేట్, మయూర్‌బాన్, ఒరిస్సా.
2. ఆశాలత, ప్రోగ్రామ కో–ఆర్డినేటర్, ఎన్‌టిహెచ్‌ఆర్‌ఎ, సికింద్రాబాద్, ఆంధ్రప్రదేశ్.
3. చంద్రమ్మ, ఫార్మర్, డెక్కన్ డవలప్‌మెంట్ సొసైటీ, పస్తాపూర్, మెదక్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.
4. పి. చంద్రన్, అడ్వకేట్, ఉడుముల్‌పేట్, తమిళనాడు.
5. చిన్న నర్సమ్మ, మీడియా కో–ఆర్డినేటర్, కమ్యూనిటీ మీడియా ట్రస్ట్, పస్తాపూర్, మెదక్ జిల్లా,
6. హెచ్.హెచ్. ఈశ్వర్, అడ్వకేట్, బెంగుళూరు, కర్నాటక.
7. సిహెచ్. గంగాధర ప్రభు, అడ్వకేట్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
8. వి. గాయత్రి, ఐసిఆర్‌ఎ, బెంగుళూరు, కర్నాటక.
9. ఇల్లోని వల్లాపు, అడ్వకేట్, తొర్రూర్, వరంగల్, ఆంధ్రప్రదేశ్.
10. జగన్నాథ్ ఛటర్జీ, కాంపెన్ కో–ఆర్డినేటర్, లివింగ్ ఫామ్స్, భువనేశ్వర్, ఒరిస్సా.
11. కె. జోగి నాయుడు, సెక్రటరీ, శారద వాలీ డెవలప్‌మెంట్ సమితి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
12. కంచి కొహ్లి, కాంపెన్ అడ్వైసర్, ఎస్‌ఎజిఇ, కల్పవృక్ష్ ఎన్విరాన్‌మెంట్ యాక్షన్ గ్రూప్, న్యూ ఢిల్లీ.
13. జె. కెనడీ, అడ్వకేట్, తిరిచీ, తమిళనాడు.
14. ఎన్. కృష్ణమూర్తి, అడ్వకేట్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్.
20. డా॥ డి. నరసింహారెడ్డి, చేతన సొసైటీ, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్.

21. కె. నిమ్మయ్య, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, పీస్, భోనగిరి, నల్గొండ, ఆంధ్రప్రదేశ్.
22. డి. పద్మావతి, అడ్వకేట్, హ్యూమన్ రైట్స్ లా నెట్‌వర్క్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్.
23. కె. పార్థసారథి, అడ్వకేట్ & సెక్రటరీ, ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్, హైదరాబాద్,
24. డా॥ ఎ. ప్రసాదరావు, ఫార్మర్ ప్రొఫెసర్, ఆచార్య ఎన్.జి. రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ, హైదరాబాద్,
25. డా॥ ప్రశాంత్ భూషణ్, సీనియర్ అడ్వకేట్, సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా, ఢిల్లీ.
26. ప్రవీణ్ దావ్కే, అడ్వకేట్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్.
27. ఎం.ఎ. కయీమ్, కన్సల్టెంట్, డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్.
28. రాజేంద్రన్ కరనం, అడ్వకేట్ & వైస్ ప్రెసిడెంట్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్.
29. ఎన్. రాజి రెడ్డి, అడ్వకేట్ & అడ్వైసరీ కౌన్సిలర్, భోనగిరి, నల్గొండ, ఆంధ్రప్రదేశ్.
30. జె. రామారావు, ఫార్మర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్.
31. ఎం.కె. రమేష్, ప్రొఫెసర్, నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీ, బెంగళూరు, కర్నాటక.
32. వి.జి. రంగనాథ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ & రిసెర్చి స్కాలర్ ఇన్ లా, పదాల రామిరెడ్డి లా కాలేజి, హైదరాబాద్,
33. ఆర్. రత్న మాధవి, డాక్యుమెంటేషనిస్ట్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్.
34. కె. రవి, అసోసియేట్ ఎడిటర్, రైతు నేస్తం, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్.
35. రెన్సా సిక్రా, అడ్వకేట్, మయూర్‌బాన్, ఒరిస్సా.
36. ఐ. రాబర్ట్ చంద్రకుమార్, అడ్వకేట్, మధురై, తమిళనాడు.
37. రోహిత్ కె. పోతుకూచి, విద్యార్థి, నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్.
38. కె. సంజయ్, అడ్వకేట్, మైసూర్, కర్నాటక.
39. డా॥ కె.వి.కె. శాంతి, అసిస్టెంట్ ప్రొఫెసర్, నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్.
40. పి.వి. సతీష్, కన్వీనర్, సౌత్ అగెయినెస్ట్ జనిటిక్ ఇంజనీరింగ్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్.
41. ఎన్. సతీష్ గౌడ, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ లా, యూనివర్సిటి ఆఫ్ లా కాలేజి & పి.జి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ లా, బెంగుళూరు, కర్నాటక.
42. ఎం.ఎ. షకీల్, అడ్వకేట్, హ్యూమన్ రైట్స్ లా నెట్‌వర్క్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్.
43. షాలినీ భుటాని, రిజనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్, ఏషియా, గ్రేయిన్, ఢిల్లీ.
44. షీలు ఫ్రాన్సిస్, ప్రెసిడెంట్, ఉమెన్స్ కలక్టివ్, చెన్నయ్, తమిళనాడు.
45. బి. శివకుమార్ గౌడ్, అడ్వకేట్, హైదారాబాద్, ఆంధ్రప్రదేశ్.
46. సోమి రెడ్డి ఒంటెల, ప్రగతి సేవా సమితి, నెల్లికుదూర్, వరంగల్, ఆంధ్రప్రదేశ్.
47. ప్రొ. శ్రీధర్ మాడభూషి, ప్రొఫెసర్ ఆఫ్ లా, నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్.
48. సుధీర్ రామచంద్రన్, అడ్వకేట్, మైసూర్, కర్నాటక.
49. పి. సుందర రాజన్, అడ్వకేట్ & కో–ఆర్డినేటర్, లాయర్స్ ఫర్ రైట్స్ & ఎన్విరాన్‌మెంట్ జస్టిస్, చెన్నయ్, తమిళనాడు.
50. కె. సురేష్ కన్నా, డిప్యూటీ డైరెక్టర్, కుదుబం, తిరిచీ, తమిళనాడు.
51. సుష్మా రెడ్డి, కో–ఆర్డినేటర్, సౌత్ అగెయినెస్ట్ జనిటిక్ ఇంజనీరింగ్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్.
52. ఎ. తమిళ్ మణి, అడ్వకేట్, తిరిచిరాపల్లి, తమిళనాడు.
53. కె. తిలగేశ్వరన్, అడ్వకేట్, చెన్నయ్, తమిళనాడు.
54. వేదాంత, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మారి, వరంగల్, ఆంధ్రప్రదేశ్.
55. కె.ఆర్. వేణుగోపాల్, ఐఎఎస్, ఫార్మర్ సెక్రటరీ టు ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్
56. ఎం. వెట్రి సెల్వన్, అడ్వకేట్, చెన్నయ్, తమిళనాడు.